Andhra Jyothy Dt 27/11/23



## 'హెచ్ఏఎంఎల్'కు

# పీఆర్ఎస్ఐ జాతీయ అవార్డు

హైదరాబాద్ సిటీ, నవంబర్ 26 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) వార్తలేఖకు ప్రతిష్టాత్మకమైన పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ) జాతీయ అవార్డును గెలుచుకుంది. జూన్ 2023 త్రైమాసికానికి సంబంధించిన వార్తలేఖలో భాగంగా హెచ్ఏఎంఎల్ సంస్థ ఎయిర్‌పోర్టు మెట్రో రైలు ప్రాజెక్టు ప్రత్యేకతలు, నిర్మాణానికి ముందు చేపట్టిన పనుల వివరాలు, ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి నిర్వహించిన క్షేత్రస్థాయి పర్యటనలు, ఫొటోలను వివరణాత్మకంగా ప్రచురించింది. ఇందులో భాగంగా ఎయిర్‌పోర్టు మెట్రో వార్తాలేఖకు ఐటీసీ లిమిటెడ్ న్యూస్‌లెటర్‌తో కలిపి సంయుక్తంగా పీఆర్ఎస్ఐ జాతీయస్థాయిలో మొదటి బహుమతిని అందజేశారు. న్యూఢిల్లీలో శనివారం రాత్రి జరిగిన అంతర్జాతీయ ప్రజాసంబంధాల ఉత్సవాల్లో రాజ్యసభ సభ్యుడు సుధాంశు త్రివేది, పార్లమెంట్ సభ్యుడు నరేష్ బన్సాల్ సమక్షంలో స్వామి చిదానంద సరస్వతి స్వామిజీ, రిషికేష్ చేతుల మీదుగా హైదరాబాద్ మెట్రో రైలు సీపీఆర్ఓ మల్లాది కృష్ణానంద్ అవార్డును స్వీకరించారు. కాగా, జాతీయ అవార్డును స్వీకరించిన సీపీఆర్ఓ, ఆయన బృందాన్ని ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అభినందించారు.




అవార్డును అందుకుంటున్న మల్లాది కృష్ణానంద్